# మంటిదివ్వ కవిత్వం



# మంటిదివ్వ

క వి త్వ ం

సిరికి స్వామినాయుడు

స్నేహకళాసాహితి ప్రచురణ
కురుపాం/పార్వతీపురం

**MANTI DIVVA**
*kavitwam*
***Siriki Swamy Naidu***

Copies : 500

*First Edition :* 07 August 2011

*For Copies :*
**Siriki Swami Naidu,** H.M,
Bangaramma Colony
BELAGAM, Parvathipuram
Vijayanagaram (D.T.), PIN : 535501
Cell : 9494010330

Visalandra Book House
Prajasakti Book House
Disa Book House
Navodaya Book House

*Cover Photo :*
Chandanpalli Gopala Rao

*Cover Design :*
A.Giridhar
Cell : 97042 44344

*DTP & Printing :*
Sri Sri Printers
Vijayawada - 2
Cell : 94906 34849

Price : Rs. 80/-

నాగేటి చాలు మీద నడక నేర్పి,
నా వెలుగు  చూడకుండానే వెళ్ళిపోయిన
నాన్న కు...
బతుకులోని బాధనూ, తీపినీ తేటతెల్లం చేసిన
అమ్మ కు....

# ఇదీ... మంటి దివ్వెల వరస


| | | |
|---|---|---|
| ఒక ఉజ్వల భవిష్యత్తు నాశిస్తూ ... | కె. శివారెడ్డి | 7 |
| తల్లి నేల కోసం తల్లడిల్లుతున్న కవి గురించి... | గంటేడ గౌరునాయుడు | 15 |
| మట్టి పొరల్లోంచి... | సిరికి స్వామి నాయుడు | 18 |

| | |
|---|---|
| మంట | 21 |
| నాకో తోటమాలి కావాలి | 23 |
| జల దీపం | 25 |
| కంచే చేను మేస్తే ... ! | 28 |
| సముద్రం మీద చందమామ | 31 |
| కళ్లం | 33 |
| గున్నమామిడి తోట | 35 |
| దండాసి | 37 |
| అడవి | 39 |
| పల్లె – ఓ పురాజ్ఞాపకం !! | 41 |
| ఉదయం | 44 |
| ఒక పక్షి – ఒక ముసలి సత్రం | 46 |
| మహానది | 48 |
| బతుకు బొమ్మ | 50 |
| పొద్దు | 52 |
| సొమ్ములోడు | 53 |
| ఎర్ర మందారాలు | 55 |
| మార్కెట్ మంటల్లో.....! | 58 |
| రసగుల్ల | 60 |

| | |
|---|---|
| భేతాళ ప్రశ్న | 62 |
| మట్టికి మరణం లేదు | 64 |
| చెమట పిట్ట | 66 |
| అతడు నడిచిపోతూనే ఉంటాడు ! | 68 |
| పెంపకం | 70 |
| ఒక నినాదం – ఒక నిషేధం | 72 |
| వలస దారిలో... ! | 74 |
| వెన్నెల గూడు | 76 |
| మంటి దివ్వ | 78 |
| మేదరి | 80 |
| అజ్ఞాత వాసం | 82 |
| అగ్ని తోరణాలు | 84 |
| అతడు పోయాక...! | 86 |
| మనిషి – ఓ నిరసన పతాకమై ఎగరాలిపుడు !! | 88 |
| కళింగాంధ్రా ..... ! | 90 |
| ఆమెతో పోలికా...! | 92 |
| మంటి కుండ | 94 |
| శవ దహనాల సంబరం | 96 |
| రేపటి బాటసారి | 99 |
| నిర్వాసిత గీతం | 101 |
| తూరుపు ఒక నెత్తుటి పొద్దు! | 103 |

# ఒక ఉజ్వల భవిష్యత్తు నాశిస్తూ . . . . .

ఇది సిరికి స్వామినాయుడు మొదటి కవితా సంపుటి. పార్వతీపురం దగ్గరలో ఏజన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయుడుగా ఉద్యోగం చేస్తున్నాడు. ఉత్తరాంధ్రాకవి. లేదు, కళింగాంధ్రాకవి. ఇవి చెప్పడం ద్వారా అతనికి సంక్రమించిన భౌగోళిక భౌతిక వారసత్వాన్ని, సాహిత్య తాత్విక వారసత్వాన్ని గుర్తుచేయటానికే. స్వామినాయుడు యిపుడిపుడే involve అవుతున్న కొత్తతరం కవి. ఛాయరాజ్, గౌరునాయుడు, తనకు ముందున్న తరానికిచెందిన కవులు. గురజాడ నుండి ఉత్తరాంధ్రకు సంక్రమించిన గొప్పసాహిత్య వారసత్వముంది. శ్రీశ్రీ, శ్రీరంగం నారాయణబాబు, రోణంకి అప్పలస్వామి, పతంజలి, ఇటు కాళీపట్నం రామారావు మాష్టారు, రావిశాస్త్రి, చాసో, తదితరుల, అటు కవిత్వధార, వచనధార కలగలిసి ప్రవహించిన ఒక సామాజిక సాంస్కృతిక సాహిత్యవారసత్వముంది. భాషకు సంబంధించి, గురజాడ నుంచి గిడుగు రామ్మూర్తి పంతులుగారి నుంచి పతంజలిదాకా కొనసాగిన వారసత్వముంది. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం యిత్యాది పట్టణాల ద్వారా అందుబాటులోకి వస్తున్న పశ్చిమదేశాల సాహిత్యపు కొత్తగాలులు, తాత్విక సైద్ధాంతిక నేపథ్యాలు – యివన్నీ ముందుతరానికి ఎలా ప్రేరణయిచ్చాయో – వారి నుంచి సంక్రమించిన మేలిమి వారసత్వం ఈ తరానికి ఒక గొప్ప మేలుకొలుపు, ప్రేరణ – సంస్కరణవాదం కానీ వ్యవహారిక భాషోద్యమంగానీ, ఒక రకమైన బూర్జువా ప్రజాస్వామికీకరణకానీ–

ఇవన్నీ దృశ్యాదృశ్యాలుగా నేటి తరానికి అందివచ్చిన వనరులు – వీటన్నింటికి తోడు 60 దశకంలో నక్సల్‌బరీ తిరుగుబాటుగానీ, శ్రీకాకుళ ఉద్యమమై ఉద్దానాన్ని అల్లల్లాడించి, అంటుకుని ఇటు కరీంనగర్, గోదావరి లోయదాకా విస్తరించి ఒక కొత్త వర్గపోరాటాలు చరిత్రలో కలగలిసి రూపొందిన సాహిత్య వారసత్వమూ ఈతరానికుంది. బహుశ ఈ తరానికి అవన్నీ, ఆ రాజకీయ, సాహిత్య సాంస్కృతిక ఉద్యమాలన్నీ, పరోక్షంగా తాకినా – యిపుడు జరుగుతున్న పోరాటాలు, ఖనిజాల

తవ్వకాలకు వ్యతిరేకంగా, సెజ్‌లకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాలు ప్రేరణయినాయి.

సిరికి స్వామినాయుడుకి లీలగానయినా ఈ చరిత్రక్రమం తెల్సు. ముఖ్యంగా ఆ కేంద్రంలో నుంచుని తను స్పందించి, బాధపడి రాస్తున్నాడు. నిర్దిష్టమౌతూ మరీ మరీ మూలాల్లోకెళ్ళే ప్రయత్నమూ ఉంది. సుబ్బారావు పాణిగ్రాహి, భూషణం మాష్టారుల వంశం తనదని తనకు తెలియదా ! తెలుసు. తను నిర్వహించాల్సిన బాధ్యతాతెలుసు. ఈ కవితాసంపుటి మంటిదివ్వలోని కవిత్వమంతా నిర్ధిష్టమైందే. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న ఘటనలకో, ప్రజల పోరాటాలకో, గిరిజన తిరుగుబాటుకో రాజ్యం హింసావిధానానికో స్పందించి రాసినవే ఎక్కువ.

ఈనాడు వస్తున్న వచన కవిత్వంలో రెండు మార్గాలున్నాయి. ఒకటి పాశ్చాత్య సాహిత్య సంపర్కంతో ప్రపంచ సాహిత్యానికి expose అయి, ఒక sophisticated సాంద్ర కవిత్వరూపం – భాషారూపాల విషయంలో– రెండు అచ్చమైన దేశీయ విధానం. ఒక కవితాత్విక భావజాలమేదయినా తను రూపొందించుకునే కవిత్వ పరిభాష, ప్రాదేశికమై ఒక గాఢమయిన native touch తో ఏర్పరచుకుని ముందుకు సాగేది. బహుశ ఆధునిక వచన కవిత్వంలో అచ్చమయిన వచన కవితా రూపానికి ఆద్యుడు, బహుళంగా ప్రచారం చేసినవాడు కుందుర్తి గారు. రూపాన్ని ఉద్యమంగా నడిపి వచన కవిత్వం స్థిరపడటానికి పునాదివేసినవారు. ఈ రెండు మార్గాల్లో నడుస్తున్న కవులున్నారు. అయితే మొదటి మార్గానికి చెందినవాళ్ళే ఎక్కువ. దానికి ప్రపంచం దగ్గరవ్వటం – ప్రపంచ సాహిత్యం పుష్కలంగా అందుబాటులోకి రావటం, కొత్తనిర్మాణ పద్ధతులు, వ్యూహాలు తెలుసుకొనే అవకాశముండటం. రెండు – పల్లెలు నగరాలు అవుతున్న సందర్భంలో పల్లె భాష రూపాంతరం చెంది, తన అసలు స్వరూపాన్ని కోల్పోవటం.

సిరికి స్వామినాయుడు కుందుర్తి దేశిమార్గానికి చెందినవాడు. వస్తువు ఎంత నిర్దిష్టమో, భాష అంత దేశీయం. తను ఎన్నుకున్న పోలికలు, images, అన్ని పల్లె జీవితానికి సంబంధించినవే. భాషకు సంబంధించి అనేక ప్రాబల్యాల వల్ల, ప్రభావాల వల్ల, వచ్చిన మార్పులు ఒక నగరకవిలో ఉన్నట్టుగా స్వామినాయుడు కవిత్వంలో ఉండవు. కారణం తను sophisticate కాలేదు. తన ఊహ sophisticate కాలేదు. ఇక వస్తువు తనచుట్టూ ఉన్నదే. తన పల్లెవాసులు అనుభవిస్తున్నదే. తన

ఆవేదన, తన ప్రజల ఆవేదన వ్యక్తీకరణ పొందేటప్పుడు ఉత్త ఆక్రోశంగా మిగలడు – కారణాలు వెతికే ప్రయత్నమూ చేశాడు. తను తనదయిన కవిత్వ నిర్మాణాన్ని రూపొందించుకునే ప్రయత్నం – వ్యూహాన్ని ఆచరించే ప్రయత్నం కనబడతాయి. ఎందుకంటే వస్తువు ఎంత బలమైనదైనా, వర్తమానానికి సంబందించి అయినా అది కవిత్వం కాకపోతే ప్రయోజనం లేదని స్వామినాయుడుకు తెలుసు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో పనిచేస్తూ తెలుగునాట అన్ని కవిత్వ ధోరణుల్నీ, కవిత్వాన్నీ తను శ్రద్ధగానే గమనిస్తున్నాడు. ఆ జాడలూ ఈ కవిత్వంలో కనపడతాయి.

"తూరుపు దిక్కును జూపి అమ్మనడిగాను
పొద్దేమిటి ఎరుపుగావుందని,
మీ అయ్యారబోసిన, మిరపకళ్ళమని చెప్పింది –
బంతిపూలై విరిసిన కళ్ళతో –

పడమటి దిక్కును జూపి మళ్ళీ అదే అడిగాను
మార్కెట్ మంటల్లో తగలబడుతున్న
మన బతుకులని చెప్పింది
ఎత్తిన కారం పిడికిళ్ళతో " –

ఈ కవిత రాసిన కవికి, కవిత్వమంటే తెలియదనలేం – దేన్ని ఎలా కవిత్వం చేయాలో తెలియదనలేం. రూపానికి సంబంధించి కవి ఎంత మెలుకువగావుండాలో తెలియదనలేం.

బంతిపూలై విరిసిన కళ్ళతో, ఎత్తినకారం పిడికిళ్ళతో, ఈ రెండు పోలికలూ ప్రాణభూతాలు. కవికి కార్యాకారణాలు తెలుసు. 'మంట' అనే కవిత – కళింగాంధ్రాలో పవర్ ప్లాంట్‌లకు నిరసనగా – 'కంచే చేనుమేస్తే.....' సెజ్‌లకు నిరసనగా – 'జలదీపం' తోటపల్లి నిర్వాసితులకు – 'మట్టికి మరణం లేదు' – ప్రత్యేక ఆర్థిక మండళ్లకు నిరసనగా – 'రసగుళ్ల' పల్లెల్లో అశ్లీలత నృత్యాలకు స్పందించి – 'మహానది' – యాసిడ్‌దాడులకు నిరసనగా . . – 'అతడు పోయాక' రైతు ఆత్మహత్యలకు స్పందించి, 'తూర్పు ఒక నెత్తుటి పొద్దు', కాకరాపల్లి కాల్పుల ఘటనలకు నిరసనగా నని, కవే ఆయా కవితల క్రింద, ఆయా కవితలు పుట్టటానికి కారణాలు – నిర్దిష్టమైనవే – తనే యిచ్చాడు.

తను ఆ రకంగా ప్రతికవిత కింద, దానిజన్మకారణం చెప్పకపోయినా – కవితలు చదివితే అర్ధమౌతుంది. ఏ ఏ సామాజిక సందర్భాల్లోంచి, జీవన అల్లకల్లోలాల నుంచి ఆ కవితలు పుట్టాయో......

ఈ కవితాసంపుటిలో వున్న కవితలన్నీ చాలా చాలా, నిర్దిష్టమైనవే. తన చుట్టూ, తనకు చాలా దగ్గరగా జరిగిన ఘటనకు స్పందించినవే. ఈ కవితా సంపుటిలో వున్న కవితలన్నీ – చాలా మామూలు సమస్యల్నుంచి చాలా సంక్లిష్టమై సమస్యల దాకా – ఆ సమస్యలు సృష్టించిన జీవన సంక్షోభం, శిధిలత్వం, పరాయితనం, పగిలిపోవటం వంటివైన – ఉదా॥ గ్లోబులైజేషన్ నేపథ్యంలో జరుగుతున్న విచ్ఛిత్తి – వర్గానికో విధంగా most complicated complex subject అయినా – తను దాన్ని unfold చేసి, విప్పి చెప్పేవిధానం చాలాసరళమే. అది స్వామినాయుడు ప్రత్యేకత. దానికి తానెన్నుకున్న రూపమూ, రూపనిర్మాణమూ ముఖ్యమైనవే.

ఉదాహరణకీ ఏ కవితయినా చూయించవచ్చు. ఈ సంపుటిలోని మొదటి కవిత చూడండి. శీర్షిక 'మంట'

"కోనసీమ కొబ్బరినీళ్ళు లాగుండాల్సిన
ఈ వంశధార నదీ జలాలు
యింత ఉప్పగా వున్నాయేమిటి ? అడిగాడతడు
గుక్కెడు నీళ్ళు పుక్కిల్లిస్తూ !
అణు ధూళికమ్మి కొవ్వాడకన్నీరు
నదిలో కలిసిపోయిందన్నారు వాళ్ళు
తుండుగుడ్డతో దుఃఖాన్ని ఒత్తుకుంటూ....."

అంటూ మొదలైన కవిత – యేడు స్టాంజులుగా విడిపోయి ఒక స్టాంజాలో ఒక్కోఘటన దృశ్యీకరిస్తూ మనల్ని మెట్టుమీద మెట్టెక్కిస్తూ – ఒక climax కి తీసుకెళు తుంది.

"తూరుపు కొండల మీంచిదూకే
జలపాతాల హోరేనా . . . అది' అడిగాడతడు
దిగ్భ్రాంతిగా చెవి ఒగ్గివింటూ !
'కాదు, జన పాతాల పోరన్నారు' వాళ్ళు
పెనుమంటై సాగిపోతూ"!

ఈ విధంగా కవిత నడిపిన కవికి నిర్మాణశిల్పం తెలియదనలేం – అదేదో అట్టా వచ్చింది తప్ప – ఆయనకేం తెలియదు అనలేం.

ఒక వస్తువుంది. ఒక ఎత్తుగడవుంది. వస్తువుని విప్పిచెప్పే – క్రమక్రమంగా unfold చేసే ఒక పద్దతీ వుంది.

పాఠకున్ని తనవెంట ఎలా తీసుకెళ్ళాలి, తన వస్తువులో ఎలా నిమగ్నం చేయాలి; అంతిమంగా మార్గనిర్దేశనం ఎలా చెయ్యాలి, ఇవన్నీ తనకు తెలియకుండా అమరిన నిర్మాణాలు కాదు. దీన్ని స్వామినాయుడు తనకు దగ్గరలో వున్న తనకు ప్రేరణయిన, సాహిత్య God Father అయిన గంటేడ గౌరునాయుడు దగ్గర నుంచి, దూరంగా వున్న అనేక మంది బలమైన కవుల కవిత్వాన్ని లోతుగా చదవటం వలన పెంపొందించుకున్న పద్ధతి కావచ్చు. వస్తువునెన్నుకొనే విధానంలోనూ – దాని నిర్వహించే పద్ధతిలోనూ తనదైన ప్రత్యేకతను, తనదైన భాషను, తనచుట్టూ విస్తరించిన జనజీవితం నుండి తెచ్చుకున్న పదచిత్రాలు, రూపకాలు, ఉపమలు, ప్రతీకలు, తన దృష్టికోణం నుంచి, సైద్ధాంతిక నేపథ్యం నుంచీ – కవిత్వం చేయిటానికి సర్వదా తపించాడనటానికీ ఈ సంపుటి పెద్ద ఉదాహరణ. తను నమ్మిన తాత్విక నేపథ్యం నుంచి ప్రతీకవితకీ ఒక ముగింపు – తనదయిన ఒక ముగింపు యివ్వటానికీ ప్రయత్నం చేశాడు.

“చేను మేసే కంచెను పీకేసి
పొలాలు చుట్టూ నాగళ్ళను
పోరుజెండాలుగా పాతాల్సిందే నంటూ
రేపటి భవిష్యత్ హెచ్చరిస్తోంది”.

“యిపుడు కనుచూపుమేరా నాదికాని పచ్చదనం
జీవనదికి దూరమై
బతుకు పచ్చని పల్లెకు దూరమై నే నిపుడు
ముంపునీటి మైదానం మీద చివరి జ్ఞాపకాన్నై”.

“కుహనా ప్రజాస్వామ్య పరదాలు తొలిగించి
గుంటనక్కల్ని, అదిలించి
నూరుకోట్ల ఆశల పూదోటకు కాపలాకాసే,
కొత్త తోటమాలి కావాలి”

చాలా కవితలు ఒక నిర్దిష్టమయిన ముగింపుతోనే ముగుస్తాయి. Forced ending లా అపుడపుడూ అనిపించినా ఆశ్చర్యం లేదు. ఇది అతని తొలికవితా సంపుటి. నాకు తెలిసి దరిదాపు పదేళ్ళనుంచి రాస్తున్నాడు. క్రమంగా ఎదుగుతున్నాడు. కళారహస్యాలు ఎరుకపరుచుకుంటున్నాడు. స్వామినాయుడుకి తెలుసుననుకుంటా... యిది ఒక పదేళ్ళలోనో, ఇరవైఏళ్ళలోనో ముగిసే వ్యవహారం కాదని. జీవితాంతం చేయాల్సిందేనని. క్రమక్రమంగా తనుదాంట్లో లీనం గావటానికి ఒక సాధన మొదలపెట్టాడు. కవిత్వమే జీవితమయ్యే, జీవితమే కవిత్వమయ్యే ఒకానొక అద్భుతమైన దశకు ప్రయాణిస్తున్నాడు.

మనిషి అచ్చు పల్లెటూరి రైతులా, వ్యవసాయదారుడిలా కనబడినా – ఎంత నాజూకు ఊహచేయగలడో చూడండీ.

"మంచుకురుస్తుందా . . . . .
కంటికొమ్మల్లోంచి కన్నీటిపూత రాలిపోతుంది
శివరాత్రామాసకి చింతపిక్కలంతయ్యే పిందెల్ని
కొత్తామాసకి కోడుగుడ్డంతలు జేసి
తనో గున్నమామిడితోటై కళకళలాడుతుందా.....
పై నుంచి ఎవరో ఆకతాయి పిల్లలు రాళ్లు విసురుతున్నట్టు
తోటమీద కడగండ్ల వాన కురిసి
పరుపులా రాలిపోయిన బతుకును జూసి బావురుమంటుంది".

ముడుసరుకు వస్తువయ్యే క్రమం, వస్తువు కవిత్వమయ్యే క్రమం నాయుడుకు తెలుసుననుకుంటా.

బహుశ కొత్తతరం కవులకు ఎంతో దూరం నడవకుండా ఒనగూడిన ఒక వనరు – కవిత్వం చేయటం. వాతావరణం అలావుంది. సామాజిక, రాజకీయ, సాహిత్య వాతావరణాలనుంచి, పెల్లుబుకుతున్న ఒక అద్భుతమైన సాహిత్య వాతావరణం ఈనాటి ఈతరం కవులు త్వరితగతిని పరిణామం చెందటానికీ, ఉత్తమకవిత్వం రాయటానికీ దోహదపడుతుంది. ఇది ప్రమాదికారి కూడా. కెరీర్ రాజకీయాల్లోకి దారితీస్తే అంతటి ప్రతిభావంతుడైన కొత్త కవీ ఆరిపోతాడు.

బహుశ స్వామినాయుడుకి యిదీ గమనంలోకి వచ్చే వుంటుంది. తను, తనముందు తరంవాళ్ళనీ, అంతకు ముందు తరంవాళ్ళనీ, తనతరం వాళ్ళనీ చూసాడు.

చూస్తున్నాడు. ఏ కవి పరిణామం ఎలా జరిగిందో, కవిత్వ నిర్మాణం, వ్యక్తిత్వ నిర్మాణం ఎలా జరిగిందో, ఏ ఏ అంశాల కలయిక వలన, ఏ రాజకీయ పోరాటాల వలన ఆయా కవులు ఎలా involve అయ్యారు, మహాకవులయ్యారు, లేదు, ఆగిపోయారు, లేదు ఆరిపోయారు, లేదు monotany, ఒక గడిలో ఎలా ఇరుక్కుపోయారు తనకి తెలుసుననుకుంటా... తన ముందు తరం కవుల నుంచి నేర్చుకునేది ఒక కవిత్వ విధానాన్నే కాదు, కవిత్వ జీవన నిర్మాణాన్ని, most uncompromised attitude, భయంకరమైన నిజాయితీ, ఇవి కూడా నేర్చుకోవాలి. ఫలాన కవిచేసిన తప్పులు, తను చేయకూడదు. తొందరపడకుండా నిదానంగా సాగే విధానం వుంది. దాన్ని గ్రహించాలి. ఇంతమంది ఇన్నివిధాలుగా రాస్తున్నప్పుడు, తనెక్కడ, తన ఉనికి ఎక్కడ తెలుసుకోవల్సిందే. తన కవిత్వ ఉనికి కోసం పోరాడాల్సిందే. నిజమైన కవికి, కవిత్వానికి ఎపుడూ చోటుంది. దృష్టి కవిత్వం మీదే ఉండాలి.

బహుశ సిరికి స్వామినాయుడుకి ఇవీ తెలుసుననుకుంటా. గుర్తుచేయటానికి చుట్టూ గురు, మిత్రులున్నారు. సాధన చేసే కవిమిత్రులున్నారు. నిజంగా నీవు కవివైతే నిన్ను ఎవడూ ఆపలేడు, నువ్వు ఎక్కడో మారుమూల గ్రామంలోఉన్నా......

నాయుడుకి ఫోన్ చేసా – కొన్ని నేటివ్ పదాలకి, ఆ ప్రాంతానికే ప్రత్యేకమయిన పదాలకి అర్థం తెలుసుకొనేందుకు. ఆ పని అయినాక అడిగాడు “గురువు గారూ .... నే పనికొస్తానా, నేరాసింది కవిత్వమేనా నిజం చెప్పండి” అని.

నాకు నా గతం గుర్తుకొచ్చింది. 69లో అనుకుంటా అప్పటి పరిస్థితుల్ని base చేసుకొని వ్రాసిన ఒక long poem, కె.వి. రమణా రెడ్డి గారికి పంపించి ఇలానే ఒక ఉత్తరం రాశా, ‘నే రాసింది కవిత్వమేనా, పనికొస్తానంటారా. అని దానికి ఆయన ‘నీ శక్తి నీకు తెలిసినట్టు లేదు, నువ్వు ఒక ఆంజనేయుడివి, go a head without any doubt అప్పటికింకా నా పేరు సాహిత్యలోకానికి తెలియదు. ఆ ఒక్కవాక్యం worked wonders – స్వామినాయుడుకీ అర్థమైందనుకుంటా – అంతరార్థం.

స్వామినాయుడులో ఒక తపన ఉంది. ఒక ఆగ్రహం వుంది. ఆవేదన ఉంది. అన్నిటికంటే తను తన మూలాలనుంచి విడివడక పోవటం వల్ల సంక్రమించిన ఒక శక్తివుంది. దానివలన భాషకి సౌరభం వచ్చింది. కొన్నిచోట్ల అతని అమాయకత్వమూ సొగసే అయింది.

హిపోక్రసీ లేదు. తెలియంది తెలిసినట్టు నటించే గుణమూ లేదు. దుక్కిదున్నే ఎద్దులా తలొంచుకు పనిచేసుకుపోవటమే.

మారుతున్న పరిస్థితులను బట్టి, పరభాషా కవిత్వాన్ని చదవాలి. పాశ్చాత్యకవిత్వ సాంప్రదాయం తెలియాలి. ప్రపంచ సమాజం, ప్రపంచ కవిత్వాన్ని తను expose కావాలి. ఒక వస్తువును అనేక కోణాల్లోంచి పట్టుకొనే నేర్పుఅబ్బాలి.

ఇది అతని తొలికవితా సంపుటి. ఇందులో ఒక గొప్ప వాగ్దానం ఉంది. దాన్ని వాస్తవం చేయాలంటే ఈ కృషి చాలదేమో. ఇంకా లోతుల్లోకి వెళ్లి కవిత్వాన్ని, మానవసంబంధాల్ని, సమాజమూ, వ్యక్తులు, వాటిమధ్య ఉండే బహుసున్నితమైన అంశాల్ని పట్టుకొనే లోచూపు అలవర్చుకోవాలి. దానికి తన స్పందనా గుణాన్ని మరింత పదును చేసుకోవాలి. కవిత్వం, దాని వ్యక్తీకరణ ద్వారా వచ్చే విముక్తి, ఆనందం, దానివెంట వచ్చే కీర్తి రుచిచూసాడు. ఇక వదలడనుకంటా. ఒక సిద్ధాంతం, ఒక తత్వం, కవిత్వం ఎలా realise చేయబడుతుంది, ఎలా కళాఖండం అవుతుందనేది నీ సాధన మీద, నువ్వు పోగుచేసుకున్న కవిత్వ సామాగ్రి మీద ఆధారపడి ఉంటుంది. బహుశ ఈ పాటికి సూచాయగా వాటన్నింటిని గ్రహించే ఉంటాడు. 'ఈ కవితలో ఇలా వుంది, ఆ కవితలో అలా వుంది' అని నేను లిస్టు ఇవ్వదలుచుకోలేదు. సిరికి స్వామినాయుడు కి ఉజ్వల భవిష్యత్తు ఉంది. తను మార్గం తప్పకపోతే – అతన్ని మనసారా అభినందిస్తూ.... ఆహ్వానిస్తూ.....

తేది : 25–06–2011. **– కె. శివారెడ్డి**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1325**

* * *